రేపటి తరానికి మహనీయుల ఆలోచనలు అవసరం

నవతెలంగాణ-నార్నూర్

సమాజంలోని మహనీయుల ఆలోచనలు రేపటి తరానికి అవసరమని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. మండలంలోని మలంగి గ్రామంలో తన సొంత ఖర్చులతో సేవాలాల్ ఆడిటోరియం నిర్మిస్తున్న దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్‌ను బుధవారం తన స్వగృహంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. సేవాలాల్ జీవిత చరిత్రను సమాజానికి తెలియజేయాలనే ఆలోచనతో ముందుకు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, డీఈ ధర్మేందర్ ఆడే, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్ ఉన్నారు.



డీసీసీ అధ్యక్షున్ని కలిసిన సెంట్రింగ్ అసోసియేషన్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు డీసీసీ అధ్యక్షులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాందెడపు చిన్ను, అద్ప శ్రీకాంత్, కొంతం గణేష్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు ఒల్లెపు శివభూపతి, ఉపాధ్యక్షులు షకీల్, కోశాధికారి రియాన్, షరీఫ్, షేక్ రషీద్, ఎల్లయ్య, భోజన్న, మారుతి, అలీమ్, నాజిల్, దండగుల రమేష్, గంగాధర్ గంధం, షంషీర్ రాము, శ్రీను, ఎజాస్ పాల్గొన్నారు.



సంక్రాంతి రైతుల జీవితాల్లో ఆనందం నింపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంక్రాంతి ప్రజలతో పాటు రైతుల జీవితాల్లో ఆనందలు నింపాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పండుగను పురస్కరించుకొని కార్యకర్తలతో కలిసి పతంగులను ఎగరవేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ మకర సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలో మారుతారన్నారు. ప్రజలు సుఖంగా సంతోషాంతంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సంక్రాంతి అంటే పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించేదన్నారు. కానీ కాంగ్రెస్ హయంలో రైతులు నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంద్రత్ రమేష్, వెంకటేష్, జగదీష్, ప్రహ్లాద్, నారాయణ, దాసరి రమేష్ పాల్గొన్నారు.

భక్తి మార్గానికి గ్రామస్తుల సమిష్టి కృషి అవసరం



నవతెలంగాణ-తాంసి

గ్రామాల్లో భక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలంటే గ్రామస్తుల సమిష్టి కృషి ఎంతో అవసరమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలం నిపాని గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 18వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రముఖులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా గ్రామస్తుల సమిష్టి కృషి ఉంటేనే గ్రామాల్లో భక్తి భావన పెరుగుతుందన్నారు. భక్తి భావనతో చెడు అలవాట్లు దూరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యంగా ఉంటూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయన్నారు. తన వంతు సహాయంగా ఆలయ వార్షికోత్సవానికి రూ.50వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజన్న, వైస్ ఎంపీపీ లక్ష్మన్న, మండల నాయకులు అనిల్, సంతోష్, సంజీవరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

21న ఆదివాసుల మహా గర్జనను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఈ నెల 21న హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే ఆదివాసుల మహాగర్జనకు ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలోని టీఏజీఎస్ కార్యాలయంలో ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమం నిర్వహించారు. దీనికి సచిన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపుకు వ్యతిరేకంగా, ఆదివాసీ చట్టాలను అమలు చేయాలని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీల అభివృద్ధి విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పన, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి తొడసం శంభు, పెంద్రం ఆనందరావు, టి.హన్మంతు పాల్గొన్నారు.

త్వరలో 73 వాహనాలకు వేలంపాట

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పోలీస్‌స్టేషన్‌లలో వివిధ నేరాలకు సంబంధించినవి, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 73 వాహనాలకు త్వరలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ గౌష్ ఆలం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 21 పోలీస్‌స్టేషన్లలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్నవి, గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన వాహనాలు కొన్నేండ్లు గా పోలీస్‌స్టేషన్‌లలో పేరుకుపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు న్యాయస్థానం సలహాతో బహిరంగ వేలం ద్వారా విక్రయించే ప్రక్రియ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల్లో తెలిపిన ప్రకారం వాహనదారులు జనవరి నుండి జూన్ నెల వరకు ఆరు నెలల్లోగా నిజ ధ్రువపత్రాలు అందజేసి తిరిగి పొందడానికి అవకాశం కల్పించారు. వాహనాలకు సంబంధించిన నెంబర్లు, ఇంజన్ నెంబర్లు, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లు తెలుసుకోవడానికి పోలీస్ అధికారిక ట్విట్టర్ ఖాతా, ఫేస్ బుక్‌లో పొందుపరచినట్లు తెలిపారు. ఆరు నెలల గడువు అనంతరం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్‌లో బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం అదనపు ఎస్పీ కార్యాలయం లేదా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ టి.మురళి 8712659962 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అగ్నికి వృద్ధుడి ఆహుతి

- భైంసా నుండి తీర్థ యాత్రలకు వెళ్లిన బస్సుకు అగ్నిప్రమాదం
- ఉత్తరప్రదేశ్ బృందావన్‌లో ఘటన
- కుభీర్ మండలం పల్సికి చెందిన వృద్ధుడి సజీవదహనం
- మిగతా యాత్రికులు క్షేమంగా రావడానికి ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ఏర్పాట్లు

నవతెలంగాణ-భైంసా

తీర్థ యాత్రలకు వెళ్లిన బస్సుకు అగ్నిప్రమాదం జరిగి వృద్ధుడు సజీవ దహనమైన ఘటన తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. ముధోల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని గ్రామాలకు చెందిన వారు ఈ నెల 1న తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు. యాత్రీకుల బస్సు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బృందావన్ క్షేత్రంలో మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన వృద్ధుడు సిలెం దురుపతి(63) సజీవ దహనమయ్యాడు. బస్సుతో పాటు యాత్రీకులకు సంబంధించిన సామాగ్రి, దుస్తులు, నగదు ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపు 50 మంది యాత్రీకులు బృందావన్ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. అనారోగ్య కారణాలతో దురుపతి బస్సులో ఉండగా, భార్య మిగతా యాత్రీకులతో కలిసి దర్శనానికి వెళ్లింది. దర్శనం చేసుకొని తిరిగి వచ్చే సరికి బస్సు దగ్ధమైంది. అక్కడి ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా వృద్ధుడు మాత్రం సజీవదహనమయ్యాడు. అక్కడి పోలీసులు, ఆర్ఎస్ఎస్ శ్రేణులు యాత్రికుల బస కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించి యాత్రికులను సురక్షితంగా భైంసాకు తరలించే చర్యలు చేపట్టారు.

రక్షణ చర్యలు వేగవంతం చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

బస్సు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే రామారావ్ పటేల్ బృందావన్ క్షేత్ర కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి యాత్రీకుల యోగా క్షేమాలు తెలుసుకున్నారు. యాత్రీకులను సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాద ఘటన, అక్కడ చిక్కుకున్న యాత్రీకుల వివరాలను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి అధికారులతో మాట్లాడి యాత్రీకుల తరలింపుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్టుగా తెలిసింది.

ప్రత్యేక బస్సు ఏర్పాటు, యాత్రీకుల తిరుగు ప్రయాణం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ భైంసా యాత్రికుల బృందం ఓ వీడియోను రిలీజ్ చేసింది. భైంసా నుండి తీర్థయాత్రలకు బయలు దేరిన యాత్రీకుల బస్సు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బృందావన్ క్షేత్రంలో మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాదానికి గురై వృద్ధుడు మృతి చెందాడు. యాత్రీకులకు సంబంధించిన పూర్తి సామాగ్రి, దుస్తులు, 50 మంది ప్రయాణికులకు చెందిన దాదాపు రూ.3లక్షల వరకు నగదు, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. కట్టుబట్టలతో మిగిలారు. అక్కడి వ్యాపార సముదాయాల యజమానులు బట్టలు, దుప్పట్లు, బూట్లు అందించారని, ట్రస్టు, ప్రభుత్వం తరపున ఆహారం అందిచి క్షేమంగా ఉంచారని యాత్రికులు తెలిపారు. మంగళవారం రాత్రి అక్కడి ఆర్ఎస్ఎస్ బృందం తలా ఒక్కరికి రూ.500 చొప్పున ఆర్థిక సాయం అందించారని, బుధవారం ఉదయం సైతం తలా ఒకరికి రూ.1000 ఆర్థిక సాయం అందించి, రెండు మినీ బస్సులలో భైంసా బయలు దేరడానికి ఏర్పాట్లు చేశారని వారు తెలిపారు. ప్రస్తుతం యాత్రీకులు బుధవారం ఉదయం 11 గంటలకు బృందావన్ క్షేత్రం నుండి భైంసాకు తిరుగు పయనమయ్యారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ యాత్రీకుల స్థితిగతులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.



వృద్ధుడు దురుపతి(ఫైల్)





నాలుగు పథకాలపై నేటి నుండి ఫీల్డ్ వెరిఫికేషన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 26న ప్రారంభం కానున్న నాలుగు పథకాల అమలుకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ పక్కా ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా ప్రభుత్వం నిర్దేశించిన టైమ్ లైన్ లోగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఈ నెల 16 నుండి ఫీల్డ్ వెరిఫికేషన్, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ జనవరి 16 నుండి జనవరి 20 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అమలుపై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఫిర్యాదులు, ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో లబ్దిదారులు ఈ టోల్ ఫ్రీ నం.18004251939కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదుల విభాగం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డిఆర్డీఓ రవీందర్, సివిల్ సప్లై రేషన్ కార్డులు మహ్మద్ వాజిద్, సీఈఓ జితేందర్ ఇందిరమ్మ ఇళ్ల అంశాల విధివిధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.





ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-సిరికొండ

రాష్ట్రంలోని మారుమూల గ్రామాలాన్నింటిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 16 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకం నిరుపేద ఆడపిల్లలకు గొప్ప వరం లాంటిదని అన్నారు. చెక్కులు తీసుకున్న వెంటనే లబ్ధిదారులు తమ ఖాతాల్లో జమ చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేదవాడికి అన్ని రకాలుగా మేలు చేకూర్చేందుకు ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ ఇంకా ఎన్నో పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. నేటినుండి రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులు తమ గ్రామాల్లో సర్వే నిర్వహిస్తారని అన్నారు. సర్వేకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలను అందే విధంగా ప్రజా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా పాలన చూసి ఓటు వేయాలని, కొందరు నాయకులు తమ గ్రామాల్లోకి వచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిఎల్పిఓ ఫణిందర్, తహసీల్దార్ తుకారాం, ఎంపిడిఓ రవీందర్, ఎంపీఓ సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హిమామ్, నాయకులు రఘురాం, అమృత్‌రావ్, లక్ష్మణ్, మాధవ్ పటేల్, ప్రకాష్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంక్రాంతి పండగను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు పోటాపోటీగా కొనసాగాయి. అంతకుముందు పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న కార్యకర్తలతో కలిసి పతంగి ఎగురవేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు కొనసాగించారు. పోటీలో పాల్గొన్న వారికి మొదటి ప్రైజ్ రూ.11వేలు, రెండవ ప్రైజ్ రూ.6వేలు, మూడవ ప్రైజ్ రూ.3వేలు వేలతో పాటు మరో 7గురికి, 7వేల ప్రోత్సాహక బహుమతితో పాటు పోటీలలో పాల్గొన్న మరో 200 మంది మహిళలకు కన్సోలేషన్ ప్రైజ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువకులను ప్రోత్సహిస్తూ క్రికెట్, కబడ్డీ పోటీలను సైతం నిర్వహించామని తెలిపారు. సంక్రాంతి పర్వదినాన మహిళలకు సైతం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవడం ముఖ్య ఉద్దేశమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి ప్రతి పథకాన్ని మహిళల పేర్ల మీద ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, సెవ్వ జగదీష్, గంద్రత్ రమేష్, దమ్మపాల్, కొండ గణేష్, వెనుగంటి ప్రకాష్, అశోక్ స్వామి, బట్టు సతీష్, కడదారపు దేవిష్, పరమేశ్వర్, చెందాల ఈశ్వరి, కస్తాల ప్రేమల, స్వరూపరాణి, బొడగం మమత, పర్వీన్, కరుణ, నవతే శ్రీనివాస్, ఉగ్గే విఠల్ పాల్గొన్నారు.



సింగరేణిలో ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



నవతెలంగాణ-సిరికొండ

సింగరేణిలో ఉద్యోగం సాధించిన సిరికొండ వాసి సురేష్‌ను స్థానిక బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పెంటన్న మాట్లాడుతూ ప్రతిఒక్క యువకుడు మంచి మార్గంలో నడుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన, కూలికి వెళితేగాని పూటగడవని స్థితిలో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సురేష్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, లతీఫ్, స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.

కారు బోల్తా : ఒకరికి గాయాలు

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని నిర్మల్-ఆదిలాబాద్ పాత జాతీయ రహదారి నంబర్ 7పై బుధవారం డ్యంగాపూర్ గ్రామం వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడి ఒకరికి గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం నేరడిగొండ మండలం వడూర్ గ్రామనికి చెందిన మల్లెపూల నర్సయ్య టీఎస్ 01 ఈఎం1648 నెంబర్ గల కారులో నిర్మల్ వైపు వస్తున్నాడు. డ్యంగాపూర్ శివారులో కోతుల గుంపు అడ్డు రావడంతో కారును కుడి వైపు వేగంగా తిప్పడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొని బోల్తా పడింది. అందులో ఉన్న నర్సయ్య మనమడు గౌతమ్‌కు ఎడమ భుజంపై గాయాలయ్యాయి. వెంటనే నిర్మల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పీఆర్టీయూ డైరీని ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షుడు

నవతెలంగాణ-నిర్మల్ టౌన్



పీఆర్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ సంఘం సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నిర్మల్ జిల్లా అధ్యక్షులు తోట నరేంద్ర బాబు, కొబ్బాయి శంకర్, బి.గజ్జారాం, రమేష్ రెడ్డి, కుంట సాయికుమార్, సగ్గం స్వామి, చింత మోహన్, పెంటు సాయి ప్రసాద్, రాజన్న, కృష్ణ కిషోర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని గుత్పాల గ్రామంలో మంగళవారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సందర్శించి కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, గ్రామస్తులు పలు సమస్యలు ఆయనకు వివరించారు. గ్రామంలో నీటి కొరత ఉందని, నీటిలో ఫ్లోరైడ్‌తో బాధపడుతున్నామని చెప్పారు. స్పందించిన గజేందర్ త్వరలోనే గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం హైమాస్‌లైట్లు, సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, బ్లాక్ అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎస్‌కే.వకీల్, పాలశంకర్, తోడశం శంకర్, గుట్ట శంకర్, కపిల్, మురళి గౌడ్, సద్దాం, జితేందర్ ఉన్నారు.

19న ఉత్సవాలపై సమావేశం



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని సేవాదాస్ నగర్ జగదంబ ఆలయంలో ఆదివారం నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణపై చర్చించడం జరుగుతుందనీ లంబాడా జేఏసీ నాయకులు, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కమిటీ నాయకులు బానోత్ జగన్, జాదవ్ వసంతరావు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 15న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతినీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కే రోజు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇచ్చి నిధులు కేటాయించాలని కోరారు. బంజారా భవనం కోసం పేర్కగూడలో సర్వే నెంబర్ 79 పిపి ల్యాండ్‌లో 1 ఎకరం 11 గుంటల భూమిని కలెక్టర్ ప్రొసిడింగ్ ఇచ్చారని అదే స్థలంలో గ్రామస్తులు ఎలాంటి అనుమతి లేకుండా మందిర నిర్మాణం చేయడం సరైంది కాదన్నారు. పలు అంశాలతో పాటు జయంతి ఉత్సవాలపై ఆదివారం నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో లంబాడా జేఏసీ ఉపాధ్యక్షులు నేతవత రాందాస్, శేషరావు, కిషన్, పవార్ దేవిదాస్, రాథోడ్ సుధాకర్, గడం ప్రకాష్, నరేష్, గంగారాం నాయక్, సచిన్, కార్తీక్, బాలు పాల్గొన్నారు.

'ఖాందేవుడికి ఒక ప్రత్యేకత ఉంది'



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు అతీతంగా మండల కేంద్రంలోని తొడసం వంశస్థుల ఆరాధ్య దైవం ఖాందేవుని ఆడపడుచు నువ్వుల నూనె తాగి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందనీ, దీనికి ఒక ప్రత్యేకత ఉందని ఎమ్మెల్యే కోవలక్ష్మీ అన్నారు. మంగళవారం కేంద్రంలోని ఖాందేవుని జాతర మినీ దర్బార్‌లో పాల్గొన్నారు. అంతకు ముందు మహారాష్ట్ర కెలాపూర్ ఎమ్మెల్యే తొడసం రాజు, తొడసం వంశస్థుల పెద్దలతో కలిసి సంప్రదాయం పూజలు చేశారు. పూజలో 2.5 కిలో నువ్వుల నూనెను మెస్రం నాగుబాయి తాగి మొక్కులు తీర్చుకున్నారు. నూనె తాగి మొక్కులు తీర్చుకోవడం తొడసం వంశస్థుల ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సార్మేడి దుర్గుపటేల్, ఆలయ కమిటీ చైర్మన్ తొడసం నాగోరావ్, మాజీ ఎంపీపీ మేస్రం రూపదేవ్, మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్, ఫ్యాక్స్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, మేస్రం శేఖర్ బాబు, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఉర్వేత రూప్ దేవ్, షేక్ దాదే అలీ, ఫ్యాక్స్ డైరెక్టర్ కాంతారావు దుర్గే, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరావ్ లోఖండే, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఆదివాసీ, నాయకులు పాల్గొన్నారు.

శమీ వృక్షాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్

పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల బాలికల పాఠశాల ఎదురుగా ఉన్న షమీ వృక్షాన్ని గుర్తు తెలయని వ్యక్తులు ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాహుల్ గైక్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. హిందువులు దసరా రోజున ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసే వృక్షాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో కొండాడి గంగారావు, పడాల ప్రభాకర్, ఏనుగుల రాజేశ్వర్, బీసీ రమేష్, చింతామణి శ్రీనివాస కృష్ణ, కొండా సురేష్, సాంకేతవర్ధన్, సంద రాకేష్, తనుగల రమేష్, ఎనగందుల నారాయణ ఉన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జిల్లా ప్రజలు ప్రభుత్వ పథకాలకు సంబంధించి సందేహాలను తీర్చుకునేందుకు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందించబోతున్న పథకాలకు సంబంధించి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు 6305646600 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

కలెక్టర్ ఆదేశించేనా..సాగని పనులు

- నాసిరకంగా రోడ్డు..పట్టించుకోని అధికారులు
- జాతరకు ముందు అన్ని సిద్ధం చేయాలని వేడుకోలు
- 20లోపు పూర్తి అవుతాయో లేదోనన్న అనుమానం





నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే రెండవ పెద్ద జాతరగా పేరు గాంచిన కేస్లాపూర్‌లోని నాగోబా జాతర పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈనెల 2న కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాల ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 20లోపు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయత్ రాజ్, ఐటీడీఏ ఇంజనీరింగ్, దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులకు అప్పగించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అయిన ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీడీఏ అధికారులకు అప్పగించిన పనులు ఇంకను పూర్తి కాలేదు. మర్రి చెట్టు వద్ద సేద తీరే భక్తులకోసం ఏర్పాటు చేసే స్నాన వాటికలు పూర్తి చేసిన ఇంకను నీటిని పంపిణీ చేసే ట్యాంకును అమర్చ లేదు. గోవాడ్ వెనుకల ఇంకను నల్లా నీటిని పంపిణీకి నోచుకోలేదు.

బీటీ రోడ్డుకు ప్రతి ఏటా ప్యాచ్ పనులే..

ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు గతంలో రెండు కిమీ మేర రూ.2 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. గతేడు ఈ రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులతో సరిపెట్టారు. జాతర వచ్చిందంటే అదే రోడ్డుకు మళ్ళీ ప్యాచ్ వర్క్ పనులను చేపడుతున్నారు. శాశ్వతంగా డబుల్ రోడ్డు చేయాల్సిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. జాతర వచ్చిందంటే చాలు ఈ రోడ్డుకు హడావిడిగా నాసిరకం పనులు చేస్తుండటంతో అది ఏడాదికాలం సైతం మన్నిక ఉండటం లేదు. దీంతో ఏడాది కాలం గడువక ముందు మళ్ళీ మరమ్మత్తులు చేపడుతున్నారు. దీంతో ప్రజాధనం వృథా అవుతుందే తప్ప శాశ్వత పనులు కావడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నాగోబా జాతర పనులపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



గ్రామ, వార్డు సభల నిర్వహణ పక్కాగా చేపట్టాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి ఏటా ఎకరానికి రూ.12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందన్నారు. భూభారతి(ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు రూ.12 వేల అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈనెల 22 వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, గ్రామ సభలు నిర్వహించాలన్నారు. గ్రామీణ స్థాయిలో అర్హులకు పథకాలు అందేందుకై తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు, ఏపీఎంలు, అధికారులతో సమన్వయ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీకి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో సందేహాలుంటే మండల స్థాయిలో తహసీల్దార్లు, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్ బైంసా ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : జోగు రామన్న



నవతెలంగాణ-బేల

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆర్థికంగా ఎదుగుతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అప్పుల పాలు చేస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనతో మండలంలో తీవ్ర ఉద్రికత నెలకొంది. జాతీయ రహదారిపై మాజీ మంత్రి జోగు రామన్న రోడ్డుపై బైఠాయించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన స్థలానికి పోలీసులు చేరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని, అక్రమ అరెస్టులకు సైతం వెనకాడేది లేదని బిష్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన రైతు రుణమాఫీ, రైతు బంధు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రైతులను పూర్తిగా మోసం చేసిందని మండిపడ్డారు. రైతులకు మద్దతుగా ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. రైతు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం నిమ్మకు నీరేత్తినట్టు కాంగ్రెస్ ప్రభుత్వానికి వత్తసు పలుకుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, స్వరూప రాణి, కరుణ, ప్రమోద్ రెడ్డి, ఠాక్రె గంభీర్, సతీష్ పవార్, జక్కుల మధుకర్, దేవన్న, కిషన్ వైద్య, బాల్ చందర్, జితేందర్, మంగేష్ ఠాక్రె, విపిన్ పాల్గొన్నారు.

సంస్కృతిని చాటేలా ముగ్గుల పోటీల నిర్వహణ

నవతెలంగాణ-ఉట్నూర్

సంక్రాంతి పర్వదిన సందర్భంగా మంగళవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చౌక్‌లోని సార్వజనిక్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కొండరీ రమేష్, రాథోడ్ ప్రకాష్, సంతోష్, గోపి, శ్రీనివాస్, సుమన్‌బాయి పాల్గొన్నారు.

ఇచ్చోడ : మండలంలోని బొరిగమ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉషోదయా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సహంగా పాల్గొన్నారు. పోటీల్లో మొదటి బహుమతి విజేతగా నిలిచిన సోన్న నర్మదా, రెండవ విజేతగా కళావతికు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆసిఫ్ ఖాన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అన్నెల లక్ష్మణ్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపు, ఓటమిలు సర్వసాధారణం అని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమాకాంత్, ఉషోదయా యూత్ అధ్యక్షుడు బొల్లి రవి, ప్రధాన కార్యదర్శి తాండూరు స్వామి, సోన్న రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



తాంసి



ఇచ్చోడ

తాంసి : మకర సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రామేశ్వర ఆలయంలో అవరణాలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ఎంతో ఆనందంగా సంతోషంగా చిన్నాపెద్ద తేడాలేకుండా 65 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతను అందజేశారు. ప్రథమ బహుమతి గడిచర్ల అంజలి, ద్వితీయ బహుమతి హారిక విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస, కల్యాణ్, విలాస్ ఉన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-బేల

గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లపై నేటి నుంచి నిర్వహించే సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గురువారం నుంచి పథకాల అమలుకు సర్వే చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరాలకనే ఉద్దేశ్యంతో ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వే అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి లబ్దిదారులను ఎంపిక చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రఘునాథ్ రావు, ఎంపీడీఓ మహేందర్ కుమార్, ఎంపీఓ మహేష్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓలంపియాడ్‌లో మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-నార్నూర్

రెండు రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండప్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి నేషనల్ మెటిరియాలజి ఒలంపియాడ్‌లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎర్త్ సైన్స్ అండ్ క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్‌లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ఇంటర్ విద్యార్థులు సోని, ఓంకార్ జాతీయ స్థాయిలో రెండు, ముడో బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయ సిబ్బంది వారిని అభినందించారు. రాష్ట్రం నుంచి ముగ్గురు విద్యార్థులు పాల్గొనగా నార్నూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు రెండు బహుమతులు సాధించడం గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ ప్రశాంత్ అన్నారు.

నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- ఖానాపూర్

నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (డిప్లొమా) మంజూరు చేయాలనీ, ప్రభుత్వ ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా మార్చాలన్నారు. ఎస్సారెస్పీ లింకు నుండి డీ 27 కెనాల్ ద్వారా ఖానాపూర్ నుండి కడెం మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలన్నారు. ఈ కెనాల్‌కు సైడ్ సిసి, తూములకు డోర్లు ఏర్పాటు చేసి కొన్ని వందల ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అక్రమ డిప్యూటేషన్లు రద్దుచేసి పూర్తిస్థాయిలో డాక్టర్స్, సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అల్లంపల్లి, గంగాపూర్ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, జిల్లా నాయకులు కే సర్దార్, గోపి నరసయ్య, దుర్గం లింగన్న, సింగరి వెంకటేష్, కుడుదుల రాజేష్, గోనే స్వామి, గూట్ల ప్రసాద్, మాన్య శ్రీనివాస్ రాములు పాల్గొన్నారు.

టీపంటీయూ హెచ్‌బీటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ మోడల్ స్కూల్‌లో పిరియడ్‌ల వారీగా విధులు నిర్వహిస్తున్న హెచ్‌బీటీ అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. అతిథి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. యూనియన్‌లో తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో ధన్యవాదలు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో అతిథి ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తున్న ఆర్.సందీప్, స్వరూపను సభ్యులుగా నియమించారు.

17న అండర్-14 క్రికెట్ సెలక్షన్

నవతెలంగాణ-నిర్మల్ టౌన్

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా అండర్-14 క్రికెట్ సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కోచ్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సెలక్షన్‌కి వచ్చే క్రీడాకారులు 2010 జనవరి లోపు పుట్టిన వారై ఉండాలని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ కార్డు, వైట్ జెర్సీ, కిట్‌తో పాటు 17న ఉదయం 9 గంటలకు నిర్మల్‌లోని గండీ రమణా సాయి బాబా టెంపుల్ సమీపంలో గల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో హాజరు కావాలన్నారు. సమాచారం కోసం 9912939724 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కే.కల్పన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల సలహాలు సూచనలు, ఫిర్యాదులకు 9959226002 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు, ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

నవతెలంగాణ-బెజ్జూర్



బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలయ్యాయి. కౌటాల మండలం గిన్నెలేటి గ్రామానికి చెందిన మోర్లె దివాకర్‌కు బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. మోర్ల దివాకర్ కుకుడ గ్రామంలో నుండి బెజ్జూర్‌కు అమ్మమ్మ ఇంటికి వస్తుండగా బైక్ అదుపుతప్పింది. క్షతగ్రాతుడ్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఇక్కడి నుంచి కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.

మురళీగూడ రోడ్డుకు మరమ్మత్తులు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని కమ్మర్‌గాం నుండి మురళీగూడ గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయం కావడంతో మురళీగూడ గ్రామస్తులు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండ విఠల్‌కు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.3 లక్షల నిధులు మంజూరు చేశారు. బుధవారం బెజ్జూర్ మాజీ జడ్పీటీసీ పంద్రం పుష్పలత, కాంగ్రెస్ నాయకుడు రాచకొండ కృష్ణ రోడ్డుకు మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కామెర ప్రభాకర్, కొలిపాక శ్రీనివాస్, సుంకర్ చందు, మాజీ సర్పంచ్ మధునయ్య, ఆత్రం బాపు, మల్లేష్ పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకలు



నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. మహిళలు ఉదయం నుండే తమ ఇళ్లలో శుభ్రం చేసి ఇంటి వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం పిండి వంటలు చేసి పండుగను జరుపుకున్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భోగి సందర్భంగా చిన్న పిల్లలకు పూలతో రేగి పండ్లతో భోగి స్నానాలను చేయించారు. కనుమ పండుగ సందర్భంగా మహిళలు నోములను నోముకొని ఒకరికోకరు ఇచ్చుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు ఇంటి రంగవల్లులను వేశారు.

కౌటాల : సంక్రాంతి పండుగ వేడుకలు మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మహిళలు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టి భక్తి శ్రద్ధలతో పూజించారు.

'పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంచుతాయి'



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని బాబాపూర్ లో నిర్వహించిన కబడ్డీ పోటీలు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. పాల్గొన్న వారికి కావాల్సిన సౌకర్యాలను నిర్వాహకులు అందజేయడంతో పాటు ఎటువంటి అవకతవకలు జరగకుండా చూశారు. బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహించడం, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. మొదటి స్థానం సాధించిన మాణిక్ గూడ జట్టుకు రూ.5000 బహుమతి, ద్వితీయ స్థానం సాధించిన రాజ్ గొండ్ వాంకిడి జట్టుకు రూ.3000 వేలు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, బాబాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సావిత్రిబాయి, మాజీ సర్పంచ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత



నవతెలంగాణ-కాగజ్‌నగర్

బెజ్జూరు మండల బీజేపీ అధ్యక్షునిగా ఎన్నికైన జాడి తిరుపతికి బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, నాయకులు జాడి దిగంబర్, కొండ్ర మనోహర్‌గౌడ్, కోల కిష్టయ్య, లింగాల శంకరయ్య, వసీవుల్లాఖాన్, రాకేష్, దుబ్బుల నారాయణ, భిక్షపతి, మోహన్, తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు అనుకూల తీర్పు పట్ల హర్షం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలంగాణ తొలిదశ ఉద్యమకారులకు పెన్షన్, సమరయోధుల హోదా కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించడం పట్ల ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తొలి దశ ఉద్యమకారులకు సౌకర్యాల కోసం రిటైర్డ్ ఉస్మానియా ప్రొఫెసర్, హైకోర్టు న్యాయవాది స్వామి హైకోర్టులో కేసు వేయగా తుది తీర్పు వెలువరించిందని, ఉద్యమకారులకు అనుకూలంగా తీర్పు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు.

గుండె నొప్పితో ఒకరు మృతి

నవతెలంగాణ-వాంకిడి



గుండెనొప్పితో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. పండుగ పూట ఆ ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి. మండల కేంద్రానికి చెందిన కార్ చందు(45) గుండెనొప్పితో మృతి చెందాడు. పని నిమిత్తం మహారాష్ట్రలోని లకడ్ కోటకు వెళ్లగా అక్కడ గుండె నొప్పి రావడంతో మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక జాబితా పక్కాగా ఉండాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్‌తో కలిసి అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఈనెల 16 నుండి 19 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. అదే విధంగా ఈ నెల 21, 22 తేదీలలో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు, మొదటి విడతగా రూ.6 వేలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో కనీసం 20 రోజుల పాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ క్రింద తీసుకున్న సింగరేణి, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారులకు తీసుకున్న భూముల వివరాలు జాబితాలో తీసుకోవొద్దన్నారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం రూ.1 లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డులకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డులకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 97 శాతం పూర్తి అయిందని, మిగతా వారి వివరాలు నమోదు చేయాలన్నారు. అర్హులైన వారి జాబితాపై మరొసారి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలన జరపాలని, వార్డు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రికి జాబితాను పంపించి అవసరమైన మంజూరు అనుమతులు తీసుకోవడం ద్వారా గణతంత్ర దినోత్సవం రోజున అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రైతు భరోసా పథకం జిల్లా వ్యవసాయ అధికారి, ఇందిరమ్మ ఇండ్లు హౌసింగ్ డీఈఈ, రేషన్ కార్డులు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలో కోడి పందాలు నిర్వహిస్తున్నరన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురుని అరెస్టు చేశారు. ఎస్సై ఇస్లావత్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రన్‌వెల్లి గ్రామ పరిధిలో కోడి పందాలపై దాడులు చేశారు. ముగ్గురు వ్యక్తులు, మూడు ద్విచక్ర వాహనాలు, రెండు కోడిపుంజులు, రూ.1550 నగదును స్వాధీనం చేసుకోని పలువురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కౌటాల : మండలంలోని జనగామ గ్రామ పల్లె ప్రకృతి వనం సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్నరన్న సమాచారం మేరకు మంగళవారం ఎస్సై ఎస్ మధుకర్ పోలీస్ సిబందితో కలసి దాడులు చేశారు. కోడి పందాలు ఆడుతున్న వారిని పటుకున్నారు. 9 మంది, మూడు పందెం కోళ్ళు, రూ.3900 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.



గుండి గ్రామంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని గుండి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు హాజరై మాట్లాడుతూ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలను పెంచే విధంగా చేయడానికి ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం మొదటి బహుమతి విజేత ఇగురపు అంజలి, ద్వితీయ బహుమతి విజేత తుమోజు తేజస్విని, తృతీయ బహుమతి సండే రజితలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాసదే చరన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ అలీ, మాజీ ఎంపీపీ బాలేశ్ గౌడ్, గుండి మాజీ సర్పంచ్ సెండే దత్తు, మాజీ ఎంపీటీసీ గాధవేణి మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దానిపెల్లి శ్యాంరావు, పాఠశాల కమిటీ చైర్మన్ బట్టుపెల్లి స్వప్న, సుభాష్ చారి, గుండి గ్రామ పటేల్ రాజుపటేల్, బట్టుపెల్లి గోవర్ధనచారి, మాజీ ఉపసర్పంచ్ బొమ్మకంటి భారతి, గుండి కాంగ్రెస్ నాయకులు విశ్వనాధ్, బట్టుపెల్లి కమలాకర్, సత్తయ్య, భీంరావు, నరసయ్య పాల్గొన్నారు.





పెంచికల్‌పేట్ : సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని ఎలకపల్లి గ్రామంలోని కాపువాడలో కాంగ్రెస్ నాయకుడు రాచకొండ కృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎస్సై కొమురయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కాన్సిలేషన్ బహుమతులను అందజేసి, పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఈఓ లావణ్య, మహిళా కానిస్టేబుల్ లాస్య, కాంగ్రెస్ నాయకుడు శంకర్‌గౌడ్, రాచకొండ రాజు, రామగిరి కార్తీక్, ఉప్పరి రామన్న, పోషన్న, మల్లేష్, మిట్ట రమేష్, వెంకటేష్, హరీష్, తోటరాజు, డబ్బుల ఉమేష్ పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరానికి 14 మంది హాజరు కాగా ఇందులో ఆరుగురికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 20 మందిని బుధవారం ఆపరేషన్ల నిమిత్తం బెల్లంపల్లికి తరలించారు. సొసైటీ ఖర్చులతో వీరిని రవాణా, భోజన సదుపాయం కల్పించి పంపిచినట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-అనిత దంపతులు తెలిపారు.

గడువులోగా సర్వే పూర్తి చేయాలి

- జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-కెరమెరి

ఈనెల 16 నుంచి 19 తేదీ వరకు చేపట్టే సర్వేను గడువులోగా పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 16 నుంచి 19 వరకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు తదితర అంశాలపై సర్వే చేపడుతున్నట్టు తెలిపారు. మూడు రోజులపాటు గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించాల్సి ఉంటుందన్నారు. లబ్దిదారుల గుర్తింపులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజాద్ పాషా, తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు సతీష్ రావు, అక్షయ్, గణేష్, ఈశ్వర్, వాజిద్ పాల్గొన్నారు.

'లక్ష డప్పులు..వెయ్యి గొంతులు' విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ కోరారు. హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి మండలంలోని చిర్రకుంట గ్రామంలో నిర్వహించిన దండోరా ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ లక్ష్యంగా నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలన్నారు. వర్గీకరణ అన్ని రాష్ట్ర కంటే ముందు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన అమల్లోకి తీసుకురాలేదన్నారు. కమిటీలు కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. మాదిగల ఆవేదన ప్రభుత్వానికి తెలిసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా చేపట్టే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మోతి నరసయ్య, మాడుగుల శంకర్, నీలాల మురళీ, మూతి రవి, మూతి వేణు, మోతే పరమేష్, మల్యాల నరసయ్య, మాడుగుల తిరుపతి, నీలాల తిరుపతి, పెంటపర్తి మధుకర్, నీలాల జనార్ధన్, మూతి రాజు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-కెరమెరి

క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం అన్నారు. మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో మూడు రోజులుగా ఓం జై శ్రీ బాబా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 25వ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు క్రీడల్లో 32 జట్లు పాల్గొనగా ఫైనల్ విజేతగా అంబరావ్ గూడ జట్టు విజేతగా నిలిచింది. 2వ స్థానంలో అమృతరావు గూడ, 3వ స్థానంలో భజరంగ్ వారియర్ జట్టు నిలిచాయి. విజేతలకు నిర్వహణ కమిటీ సభ్యులు, నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, గ్రామ పటేల్ దంభిరావు, బీజేపీ మండల అధ్యక్షుడు తుకారాం, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ జగన్నాథ్, నాయకులు యునుష్, కుమురం భీంరావు, దందు, భరత్, ధర్ము, నిషార్, తిరుపతి, నిర్వహణ కమిటీ సభ్యులు పెందోర్ మాణిక్ రావు, పెందోర్ శ్రీనివాస్, వినేష్, శంకర్, సోము, రాందాస్ పాల్గొన్నారు.

మాలీ సంఘం అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన లెండుగురె శ్యాంరావును బుధవారం బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ నాయకులు అంబాల ఓదేలు సన్మానించారు. ఈ సందర్భంగా ఓదేలు మాట్లాడుతూ మాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేసిన శ్యాంరావు 170 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడని, మాలీ కులస్తుల మన్ననలు పొందిన శ్యాంరావు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేజిక్కించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోగర్ల కన్నయ్య, అంబాల ఎల్లయ్య పాల్గొన్నారు.

ఫీల్డ్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని అన్ని గ్రామాల్లో ఫీల్డ్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులతో పాటు వివిధ పథకాల అమలు కోసం నిర్దేశిత సర్వేను పూర్తి చేయాలని సూచించారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పతంగుల పోటీలు

నవతెలంగాణ-జన్నారం



ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో పతంగుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 200 మంది పాల్గొన్నారు. పోటీలను ప్రతి సంవత్సరం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సోహెల్పా తెలిపారు. పతంగుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, ఫసియుల్లా, అజ్మత్, గణేష్, రియాజ్, రజాక్, అజర్ పాల్గొన్నారు.

కోలిండియాలో ప్రతిభ కనబర్చిన ఎస్టీపీపీ కళాకారులు





నవతెలంగాణ-జైపూర్

కోలిండియా పరిధి ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్-2024-25లో జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ కళాకారులు అత్యంత ప్రతిభను కబర్చి మొదటి స్థానాల్లో నిలిచారు. కోలిండియా అనుబంధ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ పశ్చి బెంగాల్‌లో ఈ నెల 14,15 తేదీల్లో కల్చరర్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో జైపూర్ ఎస్టీపీపీ ఉద్యోగి ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రవీంద్ర కుమారస్వామి వేణుగానంలో మొదటి స్థానంలో నిలువగా ఎస్టీపీపీ సీనియర్ అసిస్టెంట్ శ్రీనిధి కర్ణాటక సంగీతంలో మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఎస్టీపీపీకి చెందిన ఇద్దరు కళాకారులు వేణుగానం, కర్ణాటక సంగీతంలో మొదటి స్థానంలో నిలువడం అభినందనీయమని ప్లాంట్ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్ రావు అన్నారు. ఈ విషయమై విజేతలతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ఇరువురిని అభినందించారు.

యుద్ధ ప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక చేపట్టాలి

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-తాండూర్



ఈ నెల 26న రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం ఎంపీడీఓ సమావేశ మందిరంలో పంచాయతీ సెక్రెటరీలకు వ్యవసాయ అధికారులకు సమావేశం నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లిలోని 11వ వార్డులో క్షేత్రస్థాయి లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కు సంబంధించి ప్రస్తుతం సాగులో ఉన్న పట్టా రైతులను గుర్తించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కానీ రాళ్ల రప్పలు గల బంజరు భూములను, అనధికార లేఅవుట్లను, ఇండ్ల స్థలాలను గ్రామ కంఠం శిఖం భూములను గుర్తించాలని తెలిపారు. ఆయా భూములకు పట్టాదారులుగా ఉన్న రైతులను రైతు భరోసా లబ్దిదారుల జాబితా నుంచి తొలగించాలని సూచించారు. అవసరం మేరకు రెవెన్యూ అధికారుల సహకారంతో రికార్డులను సరిచూడాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఆధునిక సాంకేతికను ఉపయోగించి సేద్యంలో ఉన్న భూములను డీజీపీఎస్ ద్వారా గుర్తించిందని తెలిపారు. లబ్దిదారుల ఎంపికలు అవకతవకలకు పాల్పడరాదన్నారు. లబ్దిదారుల ఎంపిక రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా జరగాలని సూచించారు. బహుళ ప్రయోజన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. రేషన్ కార్డుల లబ్దిదారుల విషయంలో కుటుంబ ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పరిమాణం, జీవనోపాధి వివరాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఎంపీడీఓ శ్రీనివాస్, డీటీ ప్రసాద్, వ్యవసాయ అధికారి సుష్మ పాల్గొన్నారు.

'దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివి'



మంచిర్యాలలో..

నవతెలంగాణ-తాండూర్

దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం ఆర్మీ దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్)లో విధులు నిర్వహిస్తున్న పుప్పాల లక్ష్మణ్, మృతి చెందిన ఆర్మీ జవాన్ గోనె రాజేంద్రప్రసాద్ తల్లి రాజమ్మను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆర్మీ జవాన్‌లు ప్రాణాలను పణంగా పెట్టి బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తాండూర్ కార్యదర్శి మని కృష్ణ కోశాధికారి రచకొండ మహేష్, సభ్యులు సామా రమేష్, కాసం భాస్కర్, వూటురి నరేష్, పుల్లూరి సంతోష్ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం

మంచిర్యాల : జిల్లా కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మీ డే పురస్కరించుకొని బుధవారం పలువురు మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని ఆదర్శంగా తీసుకొని రైతులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దేశ సేవలో నిమగ్నమై విధి నిర్వహణ పూర్తిచేసుకున్న మాజీ సైనికులు ఎంఏ మాజిద్, కే సత్యనారాయణను ఆర్మీ డే సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, కార్యదర్శి చిలువేరు మహేష్ కుమార్, కోశాధికారి రాచకొండ సత్యనారాయణ, జిల్లా క్యాబినెట్ వైస్ గవర్నర్ పుల్లూరి బాలమోహన్, రీజియన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, రీజియన్ సెక్రెటరీ నలమాసు ప్రవీణ్ కుమార్, జోన్ చైర్మన్ రావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-జన్నారం

రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో ఆటో డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు నియమాలపై అవగాహన కల్పించారు. అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సును కలిగి ఉండి రోడ్డు నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, బీర్పూర్ మల్లేష్ కళాకారులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా జిల్లాకు గుర్తింపు

● జంగల్ సఫారీని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు



నవతెలంగాణ-హాజీపూర్

రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జతీయ స్థాయిలోనూ మంచిర్యాల జిల్లా పర్యాటక కేంద్రంగా త్వరలోనే గుర్తిం సాధించనుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని లక్సెట్టిపేట రేంజ్‌లో ఉన్న పాతమంచిర్యాల బీట్‌లో గల హాజీపూర్ మండలం గఢ్పూర్ గ్రామం ఎంసీసీ క్వారీ అడవిలో ఏర్పాటు చేసిన గాంధారీ ఖిల్లా జంగల్ సఫారీని కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు సఫారీ ఆవరణలో మొక్కలు నాటి జంగల్ సఫారీ రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, 25కిలో మీటర్ల విస్తరించి ఉన్న జంగల్ సఫారీలో వివిధ రకాల అటవీ వన్యప్రాణులను ప్రత్యక్షంగా వీక్షించడం గొప్ప అనుభూతి సొంతమవుతుందని ఇక భవిష్యత్తులో ఈ జంగల్ సఫారీకి పర్యాటకుల తాకిడి పెరిగి రాష్ట్ర స్థాయిలో మంచిర్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, క్వారీలో ఏర్పాటు చేసిన వైల్డ్ లైఫ్ సఫారీకి ప్రత్యేక గుర్తింపు లభించేలా అటవీ అధికారులు కషి చేయాలన్నారు. రెండు పులులు ఈ ప్రాంతంలో ఉన్నాయని, జంగల్ సఫారీ విజయవంతమైతే పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్నారు. జంగల్ సఫారీ ప్రారంభోత్సవంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అటవీ అభివృద్ధి అధికారి సర్వేశ్వర్, లక్సెట్టిపేట అటవీ రేంజ్ అధికారి అత్తె సుభాష్, కాంగ్రెస్ నాయకులు, అటవీ అధికారులు పాల్గొన్నారు. పెద్దపులితో పాటు చిరుత పులులు, ఎలుగుబంట్లు, అడవి బర్రెలు, దుప్పులు, మెఖములు, జింకలు, చుక్కల దుప్పులు, అడవి కుక్కలు, నక్కలు, సాంబర్లు, అడవి పందులు, నెమళ్ల ఇలా పలు రకాల వణ్యప్రాణులతో పాటు సఫారీలో మధ్యలో ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్లు, మంచెలు, వాచ్ టవర్లు, నీటి కుంటలు, చారిత్రాత్మక ప్రాంతమైన గాంధారీ ఖిల్లా, అటవీ అందాలు జంగల్ సఫారీలో పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతాయని, జంగల్ సఫారీ 6గురు వ్యక్తులకు ఒక్క ట్రిప్‌కు రూ. 2,100 కాగా అదనపు వ్యక్తికి రూ.350. ట్రెక్కింగ్‌కు రూ.200 నిర్ణయించామని అటవీ అధికారులు తెలిపారు.



మహాశివరాత్రి మహోత్సవం పోస్టర్ల విడుదల



నవతెలంగాణ-తాండూర్

తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవ పోస్టర్లను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బుధవారం విడుదల చేశారు. తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో మహశివరాత్రి వేడుకలు ఘనంగా చేపడతామని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని తిలక్ స్టేడియంలో శివరాత్రి పర్వదినాన ఉదయం హోమం సాయంత్రం శివపార్వతుల కళ్యాణం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి, రత్నం రాజం, నాగేష్, గెల్లీ జయరాం యాదవ్, సీనియర్ వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-జన్నారం

సంక్రాంతి పండుగ సందర్భంగా కవ్వాల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొంది విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్లో 15 జట్లు పాల్గొనగా ఫైనల్లో కవ్వాల్ జట్టు, హస్టల్ తండా జట్టు చేరుకున్నాయి. ఫైనల్‌లో రెండు జట్లు పోటీ పడగా కవ్వాల్ జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు మునువరాలి ఖాన్ కాంగ్రెస్ నాయకులు సక్కు నాయక్ శేష రావు. షాకిర్ అలీ, అల్లాటి రాజన్న, ఆకుల రాకేష్, గంగారాం, రాజశేఖర్ పాల్గొన్నారు.

హోరాహోరీగా సైకిల్ పోటీలు

● ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

● విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్ఐ సురేష్



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని గుడిపేటలో సంక్రాంతి వేళ నిర్వహించిన సైకిల్ రేస్ పోటీలు హోరాహోరీగా సాగాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని హాజీపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం గుడిపేటలో వివిధ విభాగాల్లో సైకిల్ రేస్ పోటీలు ఏర్పాటు చేయగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం 120 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ జెండా ఊపి ప్రారంభించారు. వివిధ రౌండ్ల వారిగా సైకిల్ రేస్ పోటీలు జరగగా ఫైనల్ సైకిల్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఎక్కడ తగ్గకుండా వారి సత్తాను, ప్రతిభను చాటేలా పోటీలకు మరింత ఊపు తీసుకువచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్రాంతి పండగ రోజున ఇలా చిన్నారులకు సైకిల్ పోటీలు ఏర్పాటు చేయడం, కొద్దిపాటి ప్రచారంతో సైకిల్ పోటీలకు జోష్ పెరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సురేశ్ మాట్లాడుతూ, సైకిల్ పోటీలు చిన్నారుల్లో ఉత్సాహం, మానసిక ధైర్యాన్ని నింపుతుందని ముఖ్యంగా ఆరోగ్యపరంగా దోహదపడుతుందని తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన నగదు ప్రోత్సాహకాలతో పాటు పతకాలు ప్రధానోత్సవం చేశారు. 1, 2, 3 తరగతుల విభాగంలో అశిశ్, హర్షవర్ధన్, 4, 5 తరగతుల విభాగంలో నిఖిలేందర్, అశ్విత్‌వర్మ 6, 7 తరగతుల విభాగంలో చరణ్‌కుమార్, మహేందర్, 8, 9, 10 తరగతుల విభాగంలో అభిలాష్, అర్మాన్, విద్యార్థినుల విభాగంలో శివకారుణ్య, ప్రజ్వలలు విజేతలుగా నిలవగా మొదటి, ద్వితీయ బహుమతుల కింద రూ.3 వేలు, రూ.1,500ల నగదు ప్రోత్సాహకాలతో పాటు పతకాలు అందించారు. మంచిర్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాసమల్ల శ్రీనివాసగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యాగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రవి, ఒడ్డే శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఒడ్డె బాలరాజ్, మాజీ వార్డు సభ్యుడు కందుల రమేశ్, కాంగ్రెస్ నాయకులు ఒడ్డె సుధాకర్, మల్యాల రాజ్ కుమార్లు దాతలుగా వ్యవహరించారు.



నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం



నవతెలంగాణ-జన్నారం

జన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయిన కవ్వాల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తుడు గర్వందుల సత్యాగౌడ్‌తో పాటు అదే గ్రామానికి చెందిన మరో డైరెక్టర్ బోడ తిరుపతిని కవ్వాల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మును ముందు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని గౌడ సంఘం నాయకులు ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫరాలిఖాన్ షాకీర్, ముఖ్య కవ్వాల్ గౌడ సంఘం ప్రెసిడెంట్ కాసారపు పోచాగౌడ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు బాల గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం ప్రెసిడెంట్ మూల భాస్కర్ గౌడ్, పొనకల్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పోడేటి సతీష్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, గాజుల లింగ గౌడ్, పోడేటి మల్లేష్ గౌడ్, ఒల్లాల నర్సగౌడ్, రాసమళ్ళ ప్రశాంత్‌గౌడ్, కవ్వాల్ గౌడ కులస్తులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జన్నారం

దేవునిగూడా, కామన్‌పల్లి పద్మశాలి సంఘ గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాట్ల మల్లేష్, ఉపాధ్యక్షుడిగా సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శిగా సాట్ల తిరుపతి, కార్యదర్శిగా సంబర మల్లేష్, కోశాధికారిగా కటకం మల్లేష్, ప్రచార కార్యదర్శిగా రుద్దుల సత్తయ్యలను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు ఈజీఎస్ ప్రజావేదిక

నవతెలంగాణ-కాసిపేట

ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఈ నెల 16న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకు సంబంధించిన ప్రజావేదిక నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడుత సామాజిక తనిఖీలో భాగంగా కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 01.04.2023 నుంచి 31.03.2024 రకు చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ చేపడతాయని తెలిపారు. అట్టి పనులపై తనిఖీ బృందాలు తుది నివేదికపై అధికారులు చర్చ జరిపేందుకు 16వ తేదీ, ఉదయం 9 గంటలకు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు హాజరు కావాలని సూచించారు.

ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు



నవతెలంగాణ-జైపూర్

మకర సంక్రాంతి పండుగ సంధర్భంగా కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఎండ్లబండ్ల పందెలను తిలకించేందుకు మండల పరిధిలో గల వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆధ్వర్యంలో వందలాదిగా తరలివచ్చిన రైతులు పశులకు పరుగు పందాలు నిర్వహించారు. ఎండ్ల బండ్ల పోటీల్లో పాల్గొనేందుకు చెన్నూర్, నెన్నెల, భీమారం, నస్పూర్ మండలాలతో పాటు పెద్దపల్లి జిల్లా పరిధి అచ్చులాపూర్, గుడిరేవులు, సూరారం నుండి రైతులు కాడెద్దులతో తరలి వచ్చారు. కన్నుల పండువగా కొనసాగిన ఎడ్లబండ్ల పరుగు పందాల్లో 20 జతల కాడెద్దు పాల్గొనగా నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన సాయి వెంకటి మొదటి బహుమతిగా రూ.10 వేలు నగదు గెలుపొందారు. ద్వితీయ స్థానంలో రెండు ఎండ్ల బండ్లు మధ్య టాస్ ఏర్పడింది. ఇరువురు రైతుల అంగీకారం మేరకు ఇరువురికి రూ. 7 వేల చొప్పున నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్‌కు చెందిన జలంపల్లి గణపతి, పెద్దపల్లి జిల్లా అచ్చులాపూర్‌కు చెందిన కుంచె మొండయ్యలు నగదు బహుమతి అందుకున్నారు. ఎండ్లబండ్ల పోటీలను తిలకించేందుకు వచ్చిన వారికి స్థానిక వ్యాపారస్తుడు మాదాసు రమేష్ భోజన వసతి ఏర్పాటు చేశారు. డీజే సౌండింగ్ సిస్టమ్ లంబు గణపతిరెడ్డి, డ్రోన్ కెమెరాలు పాగిడి రాజమల్లు ఏర్పాటు చేశారు. కాగా నగదు మొదటి బహుమతిగా మాజీ సర్పంచ్ చందుపట్ల పద్మజ పాపిరెడ్డి, రెండవ నగదు బహుమతులు కటుకూరి రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాచర్ల సతీష్‌లు అందజేశారు.

షటిల్ టోర్నమెంట్ విజేత కృష్ణమూర్తి జట్టు

నవతెలంగాణ-హాజీపూర్

సంక్రాంతి సందర్భంగా ముల్కల్ల జడ్పీ హై స్కూల్‌లో మండల స్థాయి షటిల్ పోటీలు నిర్వహించారు. ముల్కల్ల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయికని సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గడ్డం కృష్ణమూర్తి జట్టు ఫైనల్ విజేతగా నిలిచింది. మంగళ, బుధ వారాల్లో జరిగిన ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.



నాలుగు తరాల కుటుంబ సభ్యులు ఒకే చోట

నవతెలంగాణ-హాజీపూర్



నాలుగు తరాలు ఒకే చోట కలిసిన సంఘటనకు వేంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్ వేదికైంది. బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వంశంలోని యువకులు తమ ముత్తాత అయిన బత్తుల రాజవ్వ మల్లయ్యల పేరుతో ఆత్మీయ సమ్మేళనానికి పిలుపునిచ్చారు. ఈ పిలుపుతో 86 మంది కుటుంబ సభ్యులు ఓకె చోట చేరి విందు, వినోదాలతో రోజంతా సందడి చేశారు. ఇందులో కుటుంబ కలహాలతో ఏండ్ల తరబడి దూరంగా ఉంటున్న వారు ఈ వేదికతో ఒకటయ్యారు. ఇలా ఒక కుటుంబం కలవడం కలిసి సంతోషాలను పంచుకోవడం ఓ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.

మండల స్థాయిలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



నర్సాపూర్-జి మండల కేంద్రంలోని అరవింద స్కూల్‌లో కేడిఆర్ యూత్ సభ్యులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు వివిధ రంగులతో ముగ్గులను వేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేడిఆర్ అధ్యక్షులు దత్తాత్రేయ, యూత్ సభ్యులు ఉమామహేశ్వర్, రమేష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రవి, రాకేష్, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని కనబరచాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు వారిలోని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని బెజ్జూర్ మాజీ జడ్పీటీసీ పుష్పలత అన్నారు. బుధవారం మండలంలోని కమ్మర్గాం గ్రామంలో కుమురం భీం స్మారక గ్రామీణ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం పెరుగుతుందని, ఆటల్లో గెలుపోటములు సహజమాన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాచకొండ కృష్ణ, సోమిని మాజీ ఎంపీటీసీ ఆత్రం సాయి, మాజీ సర్పంచ్ మధునయ్య, శంకర్ గౌడ్, కొలిపాక శ్రీనివాస్, సుంకరి చందు, ఆత్రం బాపు, మల్లేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఆవరణలో వాసవి క్లబ్ సభ్యులు చిన్నారులకు పతంగులను అందించి పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో చిన్నారులు పతంగులు గాలిలోకి ఎగరవేయటంతో సందడి నెలకొంది. కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్కా కృష్ణమూర్తి, కోశాధికారి కిషోర్, సభ్యులు వేణుగోపాల్, రవీందర్, రమేష్ జగదీష్, శ్యామ్, ప్రశాంత్ పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరణ

పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ నాయకులు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలను మరింత విస్తరించాలని, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, వాసవి క్లబ్ కమిటీ సభ్యులను పెంచాలని తెలిపారు.

బాబాపూర్‌లో ఎడ్లబండ్ల పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మండలంలోని బాబాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నవనిర్మాణ యూత్ ఆధ్వర్యంలో ఎడ్లబండి పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ జిల్లా నాయకుడు అరిగెల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల నుండి ఎడ్ల బండి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ పోటీలు నిర్వహించడానికి సహకరిస్తున్న వారికి పోటీల్లో పాల్గొంటున్న రెండు జిల్లాల రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లాల నుండి రైతులు పాల్గొనగా మొదటి బహుమతి మంచిర్యాల జిల్లా టేకులపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లేష్ ఎడ్లబండి, రెండవ బహుమతి ఆసిఫాబాద్ జిల్లా దద్పపూర్ గ్రామానికి చెందిన రైతు ఉప్పరి రాజేష్ ఎడ్లబండి గెలుపొందగా, మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు నగదు అందించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రజా ప్రతినిధులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ చౌరస్తాలో జనహిత అన్నదానం

నవతెలంగాణ-తాండూర్



జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పాల్గొన్నారు. జనహిత సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమం, చలివేంద్రం ఏర్పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ 2021న దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 308వ అన్నదానం దాత బెల్లంపల్లి ఏసీపీ ఏడెల్లి వాణి-రవి కుమార్ దంపతుల కుమారుడు ఏడెల్లి సాయి చరణ్ 23వ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి ఎన్‌జీఓ బెల్లంపల్లి బాధ్యులు హనుమాండ్ల మదూకర్ జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, పూదరి నగేష్‌గౌడ్, సాయి ఈశ్వర్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

నేడు మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పెద్దాపూర్‌లో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్టు వైద్యాధికారి రవి కిరణ్ తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే స్పెషల్ మెడికల్ క్యాంప్ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందిస్తాం

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-మంచిర్యాల



జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితులు కోల్పోయిన భూముల వివరాలను ఆర్డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ పర్ధాన్ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదివాసీ పర్ధాన్ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆదివాసీ పర్ధాన్ పురోహిత్ సంఘ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉయికే సుదర్శన్, మెస్రం కేశవ్ పేర్కొన్నారు. రెండు రోజుల కిందట ఆదివాసీ పర్ధాన్ పురోహిత్ సంఘ్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో ఉన్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు వారి వారి డివిజన్ పరిధిలోని పర్ధాన్ సంఘ్ మండల కమిటీలను ఈ నెల 28లోగా నియమించాలన్నారు. అలాగే ఫిబ్రవరి 12న మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కుల దైవం గురు హీరాసుక్కా లింగో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఆదివాసీ పర్ధాన్ సమాజ్ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆత్రం అనసూయ, ఉపాధ్యక్షులు గంగాసారగ్, సెడ్మకి సుభాష్, మెస్రం నాగనాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్క శేషరావ్, సలహాదారులు పూసం ఆనంద్‌రావ్, కుస్రం సీతారాం, కమిటీ సభ్యులు మడావి శంకర్, తొడసం సీతారాం, నాయకులు వెట్టి మనోజ్, గేడం మాధవ్, కుడ్మెత ప్రకాష్ పాల్గొన్నారు.

అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు

- 26లోపు ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి
- ఎంపీడీఓ సత్యనారాయణ

నవతెలంగాణ-జైపూర్



ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిర్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణికి సంబంధించి అందిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఆహార భద్రత పథకం అమలులో కొత్తగా రేషన్ కార్డుల పంపిణికి అందిన ధరఖాస్తులను గ్రామ పంచాయతీ పరిధిలో కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు అవసరమైన వారి వివరాలను పరిశీలించాలని సూచించారు. గ్రామ సభలు ఏర్పాటు చేసిన అర్హులైన వారికి సంబంధించిన వివరాలను మండల పరిషత్‌లో సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వార సంవత్సరానికి రూ.12 వేలు రెండు విడతల్లో పంపిణి చేయనుండగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాల వారిని ఎంపిక చేయాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ సూచించారు. అదేవిధంగా 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పని చేసిన వారిలో అర్హులైన కుటుంబాల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వార పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.12 వేలు రెండు విడతల్లో పంపిణికి భూభారతి పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూ విస్తీర్ణం ఆధారంగా అర్హులైన రైతులను వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు రెండు బృందాలుగా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సివుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణికి సంబంధించి ఎంపీడీఓ, ఎంపీఓ సంయుక్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసిన అర్హులైన వారిని గుర్తించనుండగా ఈ నెల 26 లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్రీపతిబాపురావు, వ్యవసాయ అధికారి మార్క్‌గ్లాడ్సన్, ఏపీడీ మల్లేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్, రెవన్యూ ఇన్స్‌పెక్టర్లు తిరుపతి, అపూర్వదేవి, ఏపీఓ బాలయ్య, ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపికపై అవగాహన

కాసిపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపికపై సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు రైతు భరోసా లబ్దిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత (రేషన్) కార్డుల మంజూరికై కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను పంచాయితీ కార్యదర్శులకు అందజేసి అర్హులైన వారిని గుర్తించి, గ్రామ సభ నిర్వహించి వారి జాబితాపై గ్రామ సభలో చర్చించి లిస్టులను రేపటి వరకు సమర్పించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద గ్రామాలలో భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ. 12000 చొప్పున రెండు విడతల్లో రూ.6000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు ఇందుకు 2023-24 సంతవ్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన అర్హులైన కుటుంబాలను గుర్తించాలని సూచించారు. తహసీల్దార్, వ్యవసాయ అధికార్లతో కూడిన రెండు టీంలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామ సభ నిర్వహించి ఈ పథకాలు అన్ని 26న ప్రారంభం కానున్న నేపథ్యంలో 20వ తేదీ లోపు లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ అఫ్సర్ ఆలీ, వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్, ఏపీఓ నవీన్, ఆకుల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి



నవతెలంగాణ-ఉట్నూర్

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పాటు పడుతోందన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కులను సకాలంలో బ్యాంకులలో జమ చేసుకొని, ఆ డబ్బులను వృథా చేయకుండా మంచి పనుల కోసం వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి సహకారం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో వయోవృద్ధుల సమాఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్ నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా వయోవృద్ధుల కోసం సమాఖ్య ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. ఎమ్మెల్యే అభినందిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ దేవిదాస్ దేశ్‌పాండే, కార్యదర్శి రాంకులకర్ణి, పల్ల సత్యనారాయణ, కిషన్, నర్సిములు, ప్రకాష్, మోహన్, ప్రేమ్‌జీ, కిషోర్ ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మంచిర్యాల

పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పరిశీలించారు. హమాలీవాడ, దొరగారిపల్లె, రాజీవ్‌నగర్‌లో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి వార్డులో నెలకొంటున్న సమస్యలపై కాలని వాసులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల ద్వారా తెలుసుకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం రాజీవ్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సూరిమిళ్ల వేణు, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ పాల్గొన్నారు.

ఇచ్చోడ అభివృద్ధికి నిరంతరం కృషి



నవతెలంగాణ-ఇచ్చోడ

ఇచ్చోడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల మదర్సా దారులుమ్‌లో ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10లక్షలతో, ఇస్లాంపుర కాలనీలో రూ.15 లక్షలతో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదర్సా పిల్లలతో ముచ్చటించారు. మదర్సాకు విచ్చేసిన ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చోడ పట్టణాన్ని మోడల్ ఇచ్చోడగా తీర్చిదిద్దుతామన్నారు. రానున్న రోజుల్లో సీసీ రోడ్లతో పాటు డ్రెయినేజీలు నిర్మిస్తామని తెలిపారు. మదర్సాకు ఎలాంటి అవసరమున్నా కమిటీ సభ్యులు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ శిరీష్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాడ్గే సుభాష్, గైకాంబ్లే గణేష్, రమేష్ పాల్గొన్నారు.

వైద్య సేవలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వం ద్వారా అందించే వైద్య సేవలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా అమలు చేసే ఆరోగ్య పథకాలపై ప్రచారం కల్పించేలా బుధవారం జడ్పీ సమావేశ మందిరం నంచి తెలంగాణ సాంస్కృతిక కళసారథి అవగాహన బృందానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎహెచ్ఎం ద్వారా గిరిజన ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో అమలు చేసే కార్యక్రమాలపై కళా బృందం సభ్యులు వారికి అర్థమయ్యే రీతిలో పాటల రూపంలో తెలియజేస్తారన్నారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా అందే సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్, డీఏఓ శ్రీధర్, ఆర్టీఓ శ్రీనివాస్, డీపీఆర్ఓ తిరుమల, కళాకారులు పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ రూరల్ మండలం వాన్వట్ గ్రామస్తులు తమ గ్రామం నుండి బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన బంతిపెల్లి దయాకర్‌ను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన వాన్వట్ గ్రామం నుండి అధ్యక్షులుగా నియమించినందుకు బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-సిరికొండ

ఆటల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ నాయకులు ఓరగంటి పెంటన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. మొదటి బహుమతి సిరికొండ, ద్వితీయ బహుమతి సోంపల్లి, తృతీయ బహుమతి ఫకీర్ నాయక్ తండా గెల్చుకుంది. పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీలతో పాటు మొదటి బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అనిల్ యాదవ్ పూర్తి సహకారంతో వారం రోజులుగా మండలంలో క్రికెట్ పోటీలు జరిగాయన్నారు. యువతను ఆటల్లో ముందుకు తీసుకెళ్లే విధంగా, చెడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, సూర్యకాంత్, ప్రకాష్, రోహిదాస్, లతీఫ్, స్వామి, మల్లేష్, విజయ్ పాల్గొన్నారు.

అడనేశ్వర్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని అడనేశ్వర్ సేవాశ్రమంలో 38వ మహా సమాధి దినోత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వారం రోజులుగా శ్రీ సద్గురు అడనేశ్వర్ గ్రంథ సప్తాహ జరుపుతున్నారు. బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ సద్గురు అడనేశ్వర్‌ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మహా హారతి అందచేశారు. దేశ సంస్కృతి ఔన్నత్యం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. ఆశ్రమ అభివృద్ధికి, రోడ్ సౌకర్యానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి, ఆకుల ప్రవీణ్, మురళీధర్ పాల్గొన్నారు.